


RNI.NO.APTEL/2023/87681

# పబ్లిక్ రూల్

తెలుగు వార్తా దినపత్రిక



అనకాపల్లి సంపుటి 02 సంచిక 257 09 ఫిబ్రవరి 2025 వెల -1 పేజీలు -8

## ఓటమిని అంగీకరించిన ఆప్



డిల్లి
ప్రజా సేవ కోసమే రాజకీయాల్లోకి వచ్చామని, ఎన్నికల్లో ఓడినా ప్రజల వెంటే ఉంటామని అరవింద్ కేజ్రీవాల్ స్పష్టం చేశారు. దిల్లీ ప్రజల తీర్పును అంగీకరిస్తున్నామని తెలిపారు. పదేళ్లలో దిల్లీ ప్రజల కోసం ఎంతో చేశామని చెప్పారు. ప్రజలు ఇచ్చిన ప్రతిపక్ష బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తామని స్పష్టం చేశారు. ఫలితాల సందర్భంగా మీడియా సమావేశం 2

# ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ జయభేరి

**ఆప్ ను చిత్తు చేసి ఢిల్లీ పీఠం చేజిక్కించుకున్న కాషాయ దళం**

**విజయోత్సవ సభకు హాజరైన ప్రధాని మోదీ**

**ఢిల్లీ ప్రజలు అభివృద్ధి వైపు నిలిచారని వెల్లడి**

**అవినీతిపై పోరాడతామన్న వారే అవినీతిలో కూరుకుపోయారని విమర్శలు** 2

ఢిల్లీ




## ఢిల్లీ విజయంతో మోదీపై ప్రజలకు ఉన్న విశ్వాసం మరోసారి రుజువైంది ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



అమరావతి
2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా 2


## ఏపీ, ఢిల్లీ ప్రజలు తప్పు తెలుసుకుని కష్టాల నుంచి బయటపడ్డారు

**ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై చంద్రబాబు స్పందన**

**ఏపీలోనూ, ఢిల్లీలోనూ ప్రజల ఆకాంక్షలు పట్టించుకోలేదని వెల్లడి**

**ఓటేసిన పాపానికి ప్రజలను కాటేశారని విమర్శలు**

అమరావతి
ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. ఉండవల్లిలోని నివాసంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ రోజు ఢిల్లీలో బీజేపీ గెలుపు, కేవలం ఢిల్లీ ప్రజల గెలుపు కాదని... ఇది దేశ ప్రజల గెలుపు కూడా అని అభివర్ణించారు. పీపుల్స్ ఫస్ట్ అనే మోడల్ మాత్రమే పని చేస్తుందని ఈ ఎన్నిక 2




## తెలంగాణలో కొత్త రేషన్ కార్డులకు ఎన్నికల సంఘం బ్రేక్

**మీ సేవ కేంద్రాల్లో రేషన్ కార్డులకు దరఖాస్తుకు ప్రభుత్వం వెసులుబాటు**

**తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికలు**

తెలంగాణ
ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున దరఖాస్తుల ప్రక్రియను నిలిపివేయాలని ఈసీ ఆదేశాలు
తెలంగాణ కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులకు కేంద్ర ఎన్నికల సంఘం బ్రేక్ వేసింది. కొత్త రేషన్ కార్డుల కోసం మీసేవ కేంద్రాల్లో దరఖాస్తు 2




## ఢిల్లీ ఎన్నికల ఫలితాలపై రాహుల్ గాంధీ ట్వీట్

**ప్రజలు ఇచ్చిన తీర్పును వినమ్రంగా అంగీకరిస్తున్నామన్న రాహుల్ గాంధీ**

**ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగుతుందని వ్యాఖ్య**

**కార్యకర్తలకు, పార్టీకి ఓటేసిన వారికి కృతజ్ఞతలు తెలిపిన రాహుల్ గాంధీ**

ఢిల్లీ
ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. ఢిల్లీ ప్రజలు ఇచ్చిన తీర్పును వినమ్రంగా అంగీకరిస్తున్నామని 'ఎక్స్' వేదికగా 2

## పిటిషనర్లకు న్యాయవాదులు సహకరించాలి

**సుప్రీంకోర్టు న్యాయమూర్తి సరస వెంకట్ నారాయణ భట్టి -**

**అన్నమయ్య జిల్లా మదనపల్లె కోర్టు సముదాయం ఆవరణలో సీనియర్ అడిషనల్ సివిల్ జడ్జి కోర్టు**

అన్నమయ్య జిల్లా
పిటిషన్ల కోసం కోర్టుకు వచ్చే వారికి అన్ని విధాల సహకరించి సేవలు అందించాలని సుప్రీంకోర్టు న్యాయమూర్తి సరస వెంకట్ 2



## 27 ఏళ్ల తర్వాత ఢిల్లీలో బీజేపీ గెలుపు... తెలంగాణలోనూ విజయం సాధిస్తాం: కిషన్ రెడ్డి

**కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లోనూ బీజేపీ గెలుస్తుందని ధీమా**

**ఢిల్లీలో డబుల్ ఇంజిన్ సర్కార్ రాబోతుందన్న కేంద్రమంత్రి**

**ఈ గెలుపుతో దక్షిణ భారతదేశంలోనూ బీజేపీకి ఊపు లభిస్తుందని వ్యాఖ్య**

తెలంగాణ
27 ఏళ్ల తర్వాత ఢిల్లీలో కాషాయ జెండా ఎగురుతోందని, రాబోయే రోజుల్లో కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లోనూ బీజేపీ అధికారంలోకి వస్తుందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల సరళిని బట్టి బీజేపీ 2



# ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ జయభేరి

ఢిల్లీలో దాదాపు 27 ఏళ్ల తర్వాత బీజే అధికారాన్ని చేజిక్కుంచుకుంది. పదేళ్ల ఆప్ ఆధిపత్యానికి తెరదించుతూ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అఖండ విజయం సాధించింది. మరోసా అధికారం చేపట్టాలనుకున్న ఆమ్‌ఆద్మీ పార్టీ ఆశలకు కమలదళం గండికొట్టింది.

దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 48 స్థానాలను కైవసం చేసుకుంది. ఆప్ 22 స్థానాలను సొంతం చేసుకుంది. కాంగ్రెస్ మళ్లీ సున్నాకే పరిమితమైంది.

గతంలో ఎన్నడూ లేనంతగా హెూరాహెూరీగా సాగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయకేతనం ఎగురవేసింది. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీలో బీజేపీ మళ్లీ పాగా వేసింది. ఈ నేపథ్యంలో, ఢిల్లీలోని బీజేపీ కేంద్ర కార్యాలయంలో విజయోత్సవ సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ హాజరయ్యారు.

ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఢిల్లీ ప్రజలు ఇకపై ఆధునిక నగరాన్ని చూడబోతున్నారని అన్నారు. ఎన్డీఏ పాలిత రాష్ట్రాల్లో నిజమైన అభివృద్ధి చూడొచ్చని పేర్కొన్నారు. పనితీరు ఆధారంగానే అనేక రాష్ట్రాల్లో మళ్లీ బీజేపీకే అధికారం ఇస్తున్నారని తెలిపారు. హర్యానాలో సుపరిపాలనకు నాంది పలికామని, మహారాష్ట్ర రైతులకు అన్ని విధాలుగా అండగా ఉన్నామని మోదీ చెప్పారు. బీహార్ లో నితీశ్ కుమార్ కూడా ఎన్డీయేపై విశ్వాసం ఉంచారని, ఏపీలో చంద్రబాబు తన ట్రాక్ రికార్డు నిరూపించుకున్నారని వివరించారు. బీజేపీ పథకాలు పేదలు, మధ్య తరగతి ప్రజలకు మేలు చేసేలా ఉంటాయని స్పష్టం చేశారు. మోదీ గ్యారెంటీ అంటే తప్పకుండా పూర్తయ్యే గ్యారెంటీ అని ఉద్ఘాటించారు.

"ఢిల్లీని వాతావరణ కాలుష్యం, పారిశుద్ధ్య సమస్యలు పట్టిపీడిస్తున్నాయి. ఢిల్లీ చుట్టుపక్కల రాష్ట్రాల్లో ఎన్డీయే కూటమే అధికారంలో ఉంది. ఎన్డీయే పాలిత రాష్ట్రాలతో పోల్చితే ఢిల్లీలో పాలన ఎంత అధ్వానంగా ఉందో అందరూ చూశారు. అవినీతిపై పోరాడతామన్న వారే అవినీతిలో కూరుకుపోయారు. ఢిల్లీ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి అవినీతి కేసులో జైలుకు వెళ్లారు. అవినీతికి వ్యతిరేకంగా అన్నా హజారే ఎన్నో సంవత్సరాల పాటు పోరాడారు. ఇవాళ ఆ అవినీతి పార్టీ ఓటమిపై అన్నా హజారే కూడా సంతోషిస్తున్నారు.

అభివృద్ధి వైపే ఉంటామని ఢిల్లీ ప్రజలు ఓటుతో ఘనమైన తీర్పు ఇచ్చారు. యమునా నది మనందరికీ పూజ్యనీయమైన నది. కానీ, ఆ నది పరిశుభ్రతను నిర్లక్ష్యం చేశారు. కాలుష్య కోరల్లో చిక్కుకున్న యమునా నదిని మేం ప్రక్షాళన చేస్తాం. యమునా నది పవిత్రతను కాపాడతాం. ఇది మోదీ గ్యారెంటీ" అంటూ ప్రసంగించారు.

ఈ సందర్భంగా మోదీ కాంగ్రెస్ పార్టీపైనా స్పందించారు. ఢిల్లీలో వరుసగా 6 ఎన్నికల్లో కాంగ్రెస్ ఖాతా తెరవలేదని ఎద్దేవా చేశారు. సున్నా సీట్లతో రెండు పర్యాయాలు హ్యాట్రిక్ కొట్టిన కాంగ్రెస్ కు గోల్డ్ మెడల్ ఇవ్వొచ్చని వ్యంగ్యం ప్రదర్శించారు. కాంగ్రెస్ నేతలను అర్బన్ నక్సల్స్ తో పోల్చారు. కాంగ్రెస్ నేతలు అర్బన్ నక్సల్స్ భాష మాట్లాడుతున్నారని విమర్శించారు. రాష్ట్రాల్లో వివిధ వర్గాల ప్రజలను రెచ్చగొట్టడమే కాంగ్రెస్ పని అని మండిపడ్డారు.

# ఏపీ, ఢిల్లీ ప్రజలు తప్పు తెలుసుకుని కష్టాల నుంచి బయటపడ్డారు

మరోసారి నిరూపించిందని అన్నారు. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీ ప్రజలు బీజేపీకి పట్టం కట్టారని, ఇది చారిత్రాత్మకం అని వివరించారు.

కొందరు నేతలు సంక్షేమ కార్యక్రమాల పేరుతో అవినీతికి పాల్పడుతున్నారని చంద్రబాబు పేర్కొన్నారు. ఇటువంటి కొందరు నేతల వల్ల రాజకీయ కాలుష్యం పెరుగుతోందని వ్యాఖ్యానించారు.

ఆమ్ ఆద్మీ పార్టీ పాలనలో ఢిల్లీలో ఎక్కడ చూసినా చెత్త పేరుకుపోయిందని అన్నారు. కొన్ని విధానాలవల్ల ఢిల్లీ అత్యంత కాలుష్య నగరంగా మారిందని తెలిపారు. ఒకప్పుడు పంజాబ్ రాష్ట్రానికి అన్ని రంగాల్లో మంచి పేరుండేదని, ఇవాళ పంజాబ్ అంటే డ్రగ్స్ గుర్తుకువస్తున్నాయని చంద్రబాబు విమర్శించారు.

ఇటు, ఏపీలో వైసీపీ పాలనలో మద్యం మాఫియా తయారైందని ఆరోపించారు. ఏపీలో, ఢిల్లీలో అమలు చేసిన పాలసీలకు విజయం దక్కలేదని స్పష్టం చేశారు. ఏపీలోనూ, ఢిల్లీలోనూ ప్రజల ఆకాంక్షలను పట్టించుకోలేదని, ఓటేసిన పాపానికి ప్రజల భవిష్యత్తును కాటేశారని, ప్రజల అవకాశాలను పూర్తిగా నాశనం చేశారని చంద్రబాబు వ్యాఖ్యానించారు. సంపద సృష్టించలేని, ప్రభుత్వానికి ఆదాయం పెంచలేని నేతలు ఎందుకు? అని ప్రశ్నించారు. ప్రజల జీవన ప్రమాణాలు, తలసరి ఆదాయం పెరుగుతూ ఉండాలని... కానీ ఏపీ, ఢిల్లీలో ఈ అంశాలు తిరోమగనం చెందాయని అన్నారు.

అయితే... ఏపీ, ఢిల్లీ ప్రజలు తప్పు తెలుసుకుని కష్టాల నుంచి బయటపడ్డారని చంద్రబాబు వెల్లడించారు. గుజరాత్ లో సుస్థిర పాలన కారణంగా వృద్ధి రేటు బాగా పెరిగిందని తెలిపారు. చాలా రాష్ట్రాలను దాటుకుని గుజరాత్ లో తలసరి ఆదాయం పెరిగిందని అన్నారు. మోదీ విధానాలు సరైనవని ప్రజలు నమ్ముతున్నారని, గుజరాత్ లో మోదీ తెచ్చిన విధానాలు అత్యుత్తమ ఫలితాలు ఇచ్చాయని తెలిపారు.

## ఢిల్లీ విజయంతో మోదీపై ప్రజలకు ఉన్న విశ్వాసం మరోసారి రుజువైంది

నిలిచేలా మోదీ పాలన కొనసాగిస్తున్నారని ప్రశంస

మోదీ నిర్దేశించిన లక్ష్యాన్ని అందుకోవడంలో ఢిల్లీ పాత్ర అత్యంత కీలకమన్న జనసేనాని

డబుల్ ఇంజన్ సర్కార్ తో ఢిల్లీలో సమ్మిళిత అభివృద్ధి, సంక్షేమం క్షేత్ర స్థాయికి చేరతాయని వ్యాఖ్య

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. ఈ విజయంతో ప్రధాని నరేంద్ర మోదీపై ప్రజలకు ఉన్న విశ్వాసం మరోసారి రుజువైందని అన్నారు. భారత్ 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా నిలిచేలా మోదీ పాలన కొనసాగిస్తున్నారని కొనియాడారు.

మోదీ నిర్దేశించిన లక్ష్యాన్ని అందుకోవడంలో ఢిల్లీ పాత్ర అత్యంత కీలకమని జనసేనాని పేర్కొన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ ద్వారా దేశ రాజధానిలో సమ్మిళిత అభివృద్ధి, సంక్షేమం క్షేత్ర స్థాయికి చేరతాయని తెలిపారు. ఆర్థిక అవకతవకలకు ఆస్కారం లేకుండా సంక్షేమ పథకాల అమలు, పరిపాలన సాగుతాయని ఢిల్లీ ప్రజలు విశ్వసించారని పవన్ పేర్కొన్నారు. హెూంమంత్రి అమిత్ షా రాజకీయ అనుభవం, చాతుర్యం సత్ఫలితాలు ఇచ్చాయన్నారు. ఢిల్లీ అభివృద్ధికి, దేశ రాజధాని శ్రేయస్సు, సంక్షేమం కోసం వికసిత సంకల్ప్ పత్రం ద్వారా బీజేపీ ఇచ్చిన హామీలకు ప్రజల మెప్పు ఉందని, నేటి విజయానికి అదే కారణమని పవన్ చెప్పారు. మోదీపై ఢిల్లీ ప్రజలు ఉంచిన విశ్వాసానికి ప్రతీక అక్కడి ఘన విజయం అని పేర్కొన్నారు. ఈ గెలుపులో భాగస్వామ్యులైన వారందరికీ జనసేనాని అభినందనలు తెలియజేశారు.

# ఢిల్లీ ఎన్నికల ఫలితాలపై రాహుల్ గాంధీ ట్వీట్

పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో అంకితభావంతో పనిచేసిన కార్యకర్తలకు, తమ పార్టీకి ఓటు వేసిన ఓటర్లకు రాహుల్ గాంధీ ధన్యవాదాలు తెలిపారు. కాలుష్యం, ద్రవ్యోల్బణం, అవినీతి పైనా... ఢిల్లీ అభివృద్ధి కోసం, ఢిల్లీ ప్రజల హక్కుల కోసం తమ పోరాటం కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఏమాత్రం ఆశించిన ఫలితాలు సాధించలేకపోయింది. మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు గాను భారతీయ జనతా పార్టీ 48 స్థానాల్లో, ఆమ్ ఆద్మీ పార్టీ 22 స్థానాల్లో విజయం సాధించాయి. కాంగ్రెస్ పార్టీ ఒక్క స్థానంలో కూడా గెలవలేకపోయింది. అయితే, తమ ఓటు బ్యాంకు గతంలో కంటే పెరిగిందని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. 2030లో తాము అధికారంలోకి వస్తామని జైరాం రమేశ్ వంటి నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# ఓటమిని అంగీకరించిన ఆప్

నిర్వహించిన కేజ్రీవాల్ ఎన్నికల్లో విజయం సాధించిన బీజేపీకి అభినందనలు తెలిపారు.

'విద్య, వైద్యం, తాగునీరు, విద్యుత్ రంగాలతపాటు వివిధ మార్గాల్లో ప్రజలకు ఉపశమనం కలిగించేందుకు మేం ప్రయత్నించాం. ఢిల్లీలో మౌలిక సదుపాయాలను కల్పించడానికి కృషి చేశాం. ప్రజలు తీసుకున్న నిర్ణయం ఆధారంగా మేము నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్రను పోషించడమే కాకుండా ప్రజల మధ్యనే ఉండి వారికి సేవ చేస్తూనే ఉంటాము. వారి కష్టసుఖాల్లో తోడుంటాం' అని కేజ్రీవాల్ తెలిపారు. ప్రజల తీర్పును అంగీకరిస్తున్నామని ఢిల్లీ ప్రస్తుత ముఖ్యమంత్రి ఆతిశీసింగ్ అన్నారు. ఢిల్లీలో ఓటమి తమ పార్టీకి ఎదురుదెబ్బ అన్న ఆతిశీ బీజేపీ నిరంకుశత్వంపై తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టంచేశారు. ఆప్ అప్పుడు, ఇప్పుడు, ఎప్పుడూ అన్యాయానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తూనే ఉంటుందని తెలిపారు

# తెలంగాణలో కొత్త రేషన్ కార్డులకు ఎన్నికల సంఘం బ్రేక్

చేసుకోవాలని ప్రభుత్వం శుక్రవారం ప్రకటించింది. కానీ ఈరోజు రేషన్ కార్డుల దరఖాస్తులపై ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది.

తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో దరఖాస్తులను నిలిపివేసింది. కొత్త రేషన్ కార్డులు, మార్పులు, చేర్పుల దరఖాస్తు ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని ప్రభుత్వానికి ఈసీ ఆదేశాలు జారీ చేసింది.

తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల కోసం గ్రామసభల్లో దరఖాస్తు చేసుకోని వారు మీ సేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవచ్చని ప్రభుత్వం నిన్న శుభవార్త చెప్పింది. రేషన్ కార్డులు కలిగి ఉన్న వారు కూడా మీసేవ కేంద్రాల్లో మార్పులు, చేర్పులు చేసుకోవచ్చని తెలిపింది. ఈ మేరకు వెసులుబాటు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కానీ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున రేషన్ కార్డు దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియకు బ్రేక్ వేస్తున్నట్లు ఎన్నికల సంఘం తెలిపింది.

# పిటిషనర్లకు న్యాయవాదులు సహకరించాలి

నారాయణ భట్టి అన్నారు. అన్నమయ్య జిల్లా మదనపల్లె కోర్టు సముదాయం ఆవరణలో సీనియర్ అడిషనల్ సివిల్ జడ్జి కోర్టును ఆయన ప్రారంభించారు. కోర్టు ఆవరణలో ఉన్న గంగమ్మను ఆయన దర్శించుకున్నారు. అనంతరం ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో న్యాయమూర్తి మాట్లాడారు. న్యాయవ్యవస్థలో గతంలో కంటే ఇప్పుడు మెరుగైన సౌకర్యాలు ఉన్నాయని దీన్ని అందిపుచ్చుకొని మెరుగైన ఫలితాలు సాధించాలని సుప్రీంకోర్టు న్యాయమూర్తి సరస వెంకట్ నారాయణ భట్టి న్యాయవాదులకు సూచించారు. జూనియర్ న్యాయవాదులను ప్రోత్సహించి వారికి తోడ్పాటు అందించాలని తెలిపారు. తాను ఈ స్థాయికి చేరుకోవడానికి తన కుటుంబం సభ్యుల సహకారముందని అని తెలిపారు. అన్ని సౌకర్యాలతో కూడిన అడిషనల్ సివిల్ జడ్జి కోర్టును ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ మాట్లాడుతూ న్యాయవాదులు తమ వృత్తి నిర్వర్తించడం అలాగే న్యాయమూర్తి తీర్పును వెలువరించడం అంత సులభతరం కాదని తెలిపారు. మదనపల్లి నుంచి సుప్రీంకోర్టు జడ్జిగా వెంకటనారాయణ బట్టి ఎదగడం ఎంతో ఆనందించాల్సిన అంశం అన్నారు. ఏపీ హైకోర్టులో పెండింగ్? లో ఉన్న కేసులను చాలావరకూ తగ్గించామని అలాగే జిల్లా కోర్టుల్లో కూడా కేసు తగ్గించడానికి కృషి చేయాలన్నారు.

"న్యాయవ్యవస్థలో గతంలో కంటే ఇప్పుడు మెరుగైన సౌకర్యాలు ఉన్నాయి. దానిని అందిపుచ్చుకొని న్యాయవాదులు మెరుగైన ఫలితాలు సాధించాలి. జూనియర్ న్యాయవాదులను ప్రోత్సహించి వారికి తోడ్పాటు అందించాలి. అన్ని సౌకర్యాలతో కూడిన అడిషనల్ సివిల్ జడ్జి కోర్టును ప్రారంభించడం నాకు ఎంతో సంతోషంగా ఉంది"– సరస వెంకట్ నారాయణ భట్టి,సుప్రీంకోర్టు న్యాయమూర్తి

# 27 ఏళ్ల తర్వాత ఢిల్లీలో బీజేపీ గెలుపు... తెలంగాణలోనూ విజయం సాధిస్తాం: కిషన్ రెడ్డి

మ్యాజిక్ ఫిగర్‌ను దాటింది. ఆమ్ ఆద్మీ పార్టీ సుమారు ఇరవై సీట్లకు పరిమితమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ క్రమంలో ఢిల్లీ ఫలితాలపై కిషన్ రెడ్డి స్పందించారు.

ఢిల్లీలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వం రాబోతుందని ఆయన పేర్కొన్నారు. బీజేపీకి అద్భుతమైన విజయాన్ని అందించిన ఢిల్లీ ప్రజలకు కిషన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. దేశ రాజధానిలో సాధించిన ఈ విజయం దక్షిణ భారతదేశంలోనూ బీజేపీకి మంచి ఊపునిచ్చే పరిణామం అని ఆయన అభివర్ణించారు.

తెలంగాణలో బీఆర్ఎస్ తరహాలోనే కాంగ్రెస్ పాలన సాగుతోందని ఆయన విమర్శించారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా అన్ని వర్గాలను మోసం చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ బుజ్జగింపు రాజకీయాలకు పాల్పడుతోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు అన్యాయం చేస్తోందని, వారిని అవమానిస్తోందని విమర్శించారు. బీసీల్లో కాంగ్రెస్ పార్టీ పట్ల తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందని ఆయన అన్నారు.

# చోరీ కేసులో పోలీసులకు సొత్తుతో పట్టుబడిన దొంగ

వి మాడుగుల **( పబ్లిక్ రూల్ ప్రతినిధి)**





మాడుగుల మండలంలోని ఎంకోటపాడు గ్రామంలో ఇటీవల చోరీ కేసులో సంచలనం సృష్టించిన దొంగ ఎట్టకేలకు పోలీసులకు పట్టుబడ్డాడు. ఈ కేసు కు సంబంధించి ఎస్ డి పి ఓ ఎం శ్రావణి శుక్రవారం అందించిన వివరాల ప్రకారం ఈనెల రెండవ తేదీ రాత్రి ఎంకోటపాటి గ్రామంలో అదే గ్రామానికి చెందిన చర్చి పాస్టరు పనిచేయుచున్న నాతల రాజేష్ ను అనుమానితుడిగా గుర్తించి శుక్రవారం మాడుగుల ఎస్ఐ నారాయణరావు తమ ఆధీనంలోకి తీసుకోవడం జరిగిందని, అలాగే నిందితుడి దగ్గర నుండి ఒక లక్ష 42 వేల రూపాయలు నగదు, 21 గ్రాముల బంగారం,1406 గ్రాముల వెండి ఆభరణములను స్వాధీనం చేసుకున్నా మనీ ఎం శ్రావణి ఒక ప్రకటనలో తెలిపారు.

# గూడెపు హరికృష్ణ మృతి వైయస్సార్ పార్టీకి తీరని లోటు

మాడుగుల,**( పబ్లిక్ రూల్ ప్రతినిధి)**





మాడుగుల మండలం ఓమ్మలి ఎంపీటీసీ గూడెపు సత్యవతి భర్త వైసీపీ నాయకుడుగూడెపు హరికృష్ణ హఠాత్తుగా చనిపోవడం బాధాకరమని మాజీ ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, చోడవరం మాజీ శాసనసభ్యులు కరణంధర్మశ్రీ అన్నారు. శనివారం ఉదయం ఎంపీటీసీ సొంత గ్రామమైన ఓమ్మలి జగన్నాధపురం గ్రామంలో హరికృష్ణ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను అతని భార్య ఎంపీటీసీ గూడెపు సత్యవతిని ఓదార్చి ఆమెకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ నుండి మంచి కార్యకర్తగా గుర్తింపు పొందిన హరికృష్ణ వైసీపీలో కూడా కష్టపడి పనిచేసి పార్టీలో మంచి గుర్తింపు పొంది హఠాత్తుగా చనిపోవడం బాధాకరమని బూడ్ ముత్యాలనాయుడు, కరణం ధర్మశ్రీ అన్నారు. అలాగే హరికృష్ణ కుటుంబాన్ని మండల పరిషత్ ఉపాధ్యక్షులు కొత్తపల్లి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ సయ్యపురెడ్డి నారాయణరావు మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు పడాల అప్పలనాయుడు గ్రామ సర్పంచ్ చామంతుల జయరాంతో పాటు మాడుగుల సర్పంచ్ యడ్ల కళావతి, జెడ్పిటిసి కిముడు రమణమ్మతో పాటు పలువురు ఎంపీటీసీలు సర్పంచులు, వికె.పురం గ్రామ పెద్దలు హరికృష్ణ కుటుంబానికి సంతాపం తెలియజేశారు.

# గోవాడ షుగర్స్‌లో ఆర్‌డీవో విచారణ

## గోవాడ ఫ్యాక్టరీ ఈటీపీ ప్లాంట్‌ను పరిశీలిస్తున్న ఆర్‌డీవో అయిూషా

- శారదా నదిలో రసాయన వ్యర్థాలు కలవడంపై ఆరా
- ఎందుకు జాగ్రత్తలు తీసుకోలేదని ఫ్యాక్టరీ ఎండీని ప్రశ్నించిన వైనం
- కలెక్టర్‌కు నివేదిస్తామని వెల్లడి

చోడవరం, **( పబ్లిక్ రూల్ ప్రతినిధి)**



శారదా నదిలోకి గోవాడ షుగర్ ఫ్యాక్టరీ వ్యర్థాలు కలవడం వల్ల నీరు కలుషితమై నదిలో చేపలు చనిపోవడంతో పాటు పశువులు నీరు తాగడం లేదంటూ మండలంలోని భోగాపురం, ముద్దుర్తి ప్రాంతానికి చెందిన స్థానికులు ఫిర్యాదు చేయడంతో అనకాపల్లి ఆర్‌డీవో అయిూషా శనివారం గోవాడ ఫ్యాక్టరీలో విచారణ చేపట్టారు. మధ్యాహ్నం ఫ్యాక్టరీకి వచ్చిన ఆర్‌డీవో, ఫ్యాక్టరీలోని వ్యర్థ జలాలు నిల్వ చేసే ఈటీపీ ప్లాంట్‌ను పరిశీలించి ఫ్యాక్టరీ ఎండీ వి.సన్యాసినాయుడుతో మాట్లాడారు. అనంతరం ఫ్యాక్టరీ నుంచి ఔట్‌లెట్ల పరిసరాలను ఆమె అధికారులతో కలిసి పరిశీలించారు. ఫ్యాక్టరీ నుంచి శారదా నదిలోకి వెళ్లే కాలువలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఈటీపీ ప్లాంట్ నిర్వహణ గురించి ఫ్యాక్టరీ చీఫ్ కెమిస్ట్ ప్రసాద్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఫ్యాక్టరీ నుంచి కలుషిత జలాలు నదిలోకి ఎలా వెళ్లాయని ప్రశ్నించారు. నదిలో ఫ్యాక్టరీ రసాయనాలు కలవకుండా ఎందుకు జాగ్రత్తలు తీసుకోవడం లేదని ఆర్‌డీవో.. ఫ్యాక్టరీ ఎండీని ప్రశ్నించారు. ఈ వ్యవహారంపై కలెక్టర్‌కు నివేదిక అందజేస్తామని ఆమె స్పష్టం చేశారు. ఈ పర్యటనలో ఆమె వెంట జీవీఎంసీ ఈఈ శేఖర్, స్థానిక తహసీల్దార్ అంబటి రామారావు, ఎస్ఐ నాగకార్తీక్, కార్మిక సంఘం నాయకుడు రామునాయుడు, ఫ్యాక్టరీ అధికారులు పాల్గొన్నారు.




# భీష్మ ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన వడ్డాది టౌన్ టిడిపి అధ్యక్షుడు దొండా నరేష్

బుచ్చయ్యపేట**( పబ్లిక్ రూల్ ప్రతినిధి)**






మండలంలో భీష్మ ఏకాదశి సందర్భంగా శివాలయాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి ప్రధానంగా భీష్మ ఏకాదశి సందర్భంగా వడ్డాది పెద్దబజార్ వీధిలో శ్రీ మల్లికార్జున స్వామి వారి దర్శనం,దేవస్థానం నందు తెల్లవారుజాము నుండి భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమంలో వడ్డాది టిడిపి టౌన్ అధ్యక్షులు దొండా నరేష్ ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో తలారి శంకర్,అక్కిరెడ్డి కనకరాజు, వెలుగుల నాగేశ్వరరావు, దండి లక్ష్మణ్ కుమార్, పప్పల అప్పలరాజు, బాలరాజుమరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# కోడిపందాలపై పోలీసుల దాడి నలుగురు అరెస్ట్


రావికమతం **( పబ్లిక్ రూల్ ప్రతినిధి)**



మండలంలో కొట్నాబల్లి గ్రామంలో శనివారం కోడిపందాలు నిర్వహిస్తున్న వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు రావికమతం ఎస్.ఐ రఘువర్మ తెలిపారు. ఆ గ్రామంలో కోడిపందాలు నిర్వహిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు తమ సిబ్బందితో దాడి చేసి నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద ఉన్న రెండు కోళ్లు, 1,730 రూపాయలు నగదును, స్వాధీనం చేసుకున్నామని ఎస్సై రఘు వర్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టేషన్ పరిధిలో కోడిపందాలు, జూధాలు ,రికార్డింగ్ డాన్సులు వంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే నిర్వాహకుల పైన చట్టపరమైన కేసులను నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు ప్రజలు దూరంగా ఉండాలని ఆయన కోరారు. చట్టానికి వ్యతిరేకంగా ప్రవర్తించిన వారు ఎంతటి వారి నైనా సరే శిక్షించడం తప్పదని హెచ్చరించారు.

# జోరుగా కోడి పందేలు-భారీగా తరలి వచ్చిన పందెంరాయుళ్లు

**జిల్లాలోని గొలుగొండ మండలం ఏటిగైరంపేట పంచాయతీ శివారు ముంగర్లపాలెం గ్రామ సమీపంలోని పామాయిల్ తోటలో శనివారం కోడి పందేలు - పట్టించుకోని నర్సీపట్నం రూరల్, గొలుగొండ పోలీసులు**



అనకాపల్లి రూరల్, **( పబ్లిక్ రూల్ ప్రతినిధి)**

జిల్లాలోని గొలుగొండ మండలం ఏటిగైరంపేట పంచాయతీ శివారు ముంగర్లపాలెం గ్రామ సమీపంలోని పామాయిల్ తోటలో శనివారం కోడి పందేలు జోరుగా సాగాయి. ఉభయ గోదావరి జిల్లాలకు దీటుగా ఇక్కడ పందేలు నిర్వహించారు. దాదాపు 40 లక్షల రూపాయలు ఈ బరిలో చేతులు మారినట్టు సమాచారం. ఈ నెల 11వ తేదీన ఏటిగైరంపేట గ్రామంలో తలుపులమ్మతల్లి పండుగ ఉంది. ఈ పండుగకు మూడు రోజుల ముందే ఇక్కడ కోడి పందేలు జోరుగా సాగుతున్నాయి. పందేలు ప్రారంభంలో తొలి పందెం రూ. 5 లక్షలతో అట్టహాసంగా ప్రారంభించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఈ పందేలు యథేచ్ఛగా సాగాయి. పందేలు భారీ స్థాయిలో జరిగినప్పటికీ పోలీసులు కనీసం పట్టించుకోలేదు. కోడి పందేలు తిలకించేందుకు భారీగా జనం తరలివచ్చారు. జిల్లాలోని పాయకరావుపేట, గొలుగొండతో పాటు రాజమహేంద్రవరం నుంచి కూడా వచ్చి ఇక్కడ పందేలు కాశారు. ఈ పందేల నిర్వాహకుల నుంచి నర్సీపట్నం రూరల్ పోలీసులతో పాటు గొలుగొండ పోలీసులకు భారీగా ముట్టిందని ప్రచారం జరుగుతోంది. అందుకే పట్టించుకోలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

# రావణాపల్లిలో టీటీడీ సామూహిక కుంకుమ పూజలు

కొయ్యూరు ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

మండలంలోని రావణాపల్లి రామాలయం వద్ద తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి సామూహిక కుంకుమ పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ నెలవారీ ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా అల్లూరిజిల్లా కొయ్యూరు మండలం రావణాపల్లి రామాలయంలో ఈనెల 4 నుండి 9 వరకు టీటీడీ ఆధ్యాత్మిక భజన ప్రవచన కార్యక్రమాలను టీటీడీ పురాణ పండితులు చల్లా సత్యనారాయణ, హెచ్డీపిపి ప్రతినిధి పద్మరాజు ల ఆధ్వర్యంలో గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా శుక్రవారం రాత్రి నిర్వహించిన సామూహిక కుంకుమ పూజా కార్యక్రమంలో గ్రామానికి చెందిన పలువురు మహిళలు పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్డిపిపి ప్రతినిధులు మాట్లాడుతూ గ్రామాల్లో ఆధ్యాత్మిక చింతనను నెలకొల్పి సనాతన హిందూ సంప్రదాయాలను కాపాడే విధంగా నెల నెల భజన ప్రవచన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక



చింతన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రామాలయం, దుర్గాదేవి ఆలయాల అర్చకుల తో పాటు అధిక సంఖ్యలో గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.

# 12నే ఏజెన్సీ బంద్:ఆదివాసీ జెఏసి



కొయ్యూరు ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

ఆంధ్ర ప్రదేశ్ శాసనసభాపతి చింతకాయల అయ్యన్న పాత్రుడు 1/70భూబదాలయింపు నిషేధ చట్టం సవరణ చెయ్యాలన్న వివాదస్పదమైన వ్యాఖ్యలపై రాష్ట్ర వ్యాప్త ఏజెన్సీ బంద్ ఈ నెల 12 వతారీఖునని ఆంధ్ర ప్రదేశ్ ఆదివాసీ జెఏసి రాష్ట్ర వైస్ చైర్మన్ మొట్టడం రాజబాబు స్పష్టం చేసారు. ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జెఏసి రాష్ట్ర మరియు జిల్లా కమిటీలు సుదీర్ఘ చర్చల అనంతరం ఈ నెల 12వ తేదిన ఒక్కరోజు మన్యం బంద్ కు పిలుపునివ్వడం జరిగింది. దానికి అనుబంధంగా అన్ని రాజకీయ పార్టీల నాయకులుహొ ఏక తాటిపైకి వచ్చి అఖిలపక్ష మీటింగ్ పెట్టి ఫిబ్రవరి 11, 12 తేదీలలో రెండు రోజులు బంద్ కు పిలుపు ఇచ్చినట్లు మీడియా ద్వారా తెలియవచ్చింది. అందరు ఏక తాటిపైకి రావడాన్ని ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఏసి స్వాగతిస్తుంది.

అయితే ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జెఏసి సుదీర్ఘంగా చర్చించి, కరపత్రాల, గోడ పత్రికలు, బ్యానర్లు కూడా ముద్రించడం జరిగింది. జెఏసి జిల్లా కమిటీలతో సమన్వయ పరిచి తీసుకున్న ఫిబ్రవరి 12 వ తేదిన ఒక్క రోజు బంద్ కార్యక్రమంలో ఏవిధమైన మార్పు లేదు. కావున జెఏసి సభ్యులు ఫిబ్రవరి 12 వ తేదిన ఒక్క రోజు బందు విజయవంతం చేయడానికి సమాయత్తం కావాలని, కరపత్రాలు, బ్యానర్లు, గోడ పత్రికలు గ్రామాలలోకి చేర్చడానికి బాధ్యతలు తీసుకోవలసింది ఆయన పిలుపునిచ్చారు.

# గుండెపోటు వస్తే సకాలంలో స్పందించాలి

## ఆలమూరు సిహెచ్ సి లో ఉచితంగా ఖరీదైన ఇంజక్షన్

### వైద్య నిపుణులు అభిలేష్ రోగులకు సూచనలు

ఆలమూరు ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

గుండెపోటు వంటి విపత్కర పరిస్థితిలో సకాలంలో సత్వర వైద్యం పొందినప్పుడే ప్రాణహాని ఉండదని ఆలమూరు సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యునిపుణులు డాక్టర్ ఎన్.అభిలేష్, డాక్టర్ పి గోపిరామ్ సూచించారు. ఆలమూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో శనివారం రోగులకు గుండె వ్యాధి పట్ల అవగాహన నిర్వహించారు. గుండెపోటుకు గురైన సమయంలో స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రం నందు అత్యవసర వైద్యమునకు అన్ని ఏర్పాట్లు ఉన్నాయని వారు వివరించారు. గుండెపోటుకు గురైన వారికి సత్వర వైద్య నిమిత్తం హబ్ అండ్ స్పోక్ విధానంలో రూ. 40 వేల విలువ గల ఇంజక్షన్ ఉచితంగా అందించడం జరుగుతుందని వారు చెప్పారు. ఎవరికైనా గుండె నొప్పి వస్తే తక్షణం ఆలమూరు





ఆసుపత్రిలో ఈసీజీ తీసి వారికి ఈ ఇంజక్షన్ అవసరమైతే తక్షణం అందించడం జరుగుతుందని వైద్యులు వివరించారు. ఇంజక్షన్ అందించడం వల్ల ప్రాణహాని ఉండదని దీంతో మెరుగైన చికిత్స అవసరమైతే కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి పంపించడం జరుగుతుందని వారు తెలిపారు. ఆలమూరు సిహెచ్సిలో అందుబాటులో ఉన్న ఈ వైద్య విధానాన్ని సద్వినియోగం చేసుకోవాలని వైద్యులు అభిలేష్, గోపి రామ్ సూచించారు.

# ఘనంగా శ్రీ శ్రీ శ్రీ దేవి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట

గోకవరం( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

మండలంలోని రంపఎర్రంపాలెం గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ దేవి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట వైబోవంగా జరిగింది. అమ్మవారి ప్రతిష్టకి ముందు మూడు రోజుల పాటు హెూమాలు పూజలు నిర్వహించారు. అమ్మవారి విగ్రహాన్ని వీర్లంక పల్లి నుంచి పెంటపల్లి రంప ఎర్రంపాలెం గ్రామాల్లో 500 మంది ఆడపడుచులతో బోనాలు ఎత్తుకొని వీధి వీధులు అమ్మవారిని ఊరేగించారు. రెండవ రోజు హెూమాలతో కలశ పూజ





ప్రత్యేక పూజలు నిర్వహించారు . శుక్రవారం ఉదయం 8:30 నిమిషాలకు పుణ్య వాచనం పంచ, గవ్య పరాచనా, జలాధివాసం, మండపారాధన పూజ హెూమములు క్షీరాబ్దివాసము, సాయంత్రం నాలుగు గంటలు మండప హెూమాలు ధాన్యాధివాసము, 11జంటలతో హెూమాలో పాల్గొని పూజలు నిర్వహించారు. మూడవరోజు పున్యవాచన గణపతి పూజ నవరత్న స్థాపన విగ్రహ ప్రతిష్ట గోదృష్టి కన్య దృష్టి ,మహా పూర్ణాహుతి దర్శనం పూజ మంగళ హారతిలతో ఉదయం11.21 నిమిషాలకు ఘనంగా అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు .ప్రతిష్ట అనంతరం ఊరులో ఆడపడుచులు తెచ్చిన బూరెలు గోపురం నుంచి ఎగరేయడం జరిగింది. అన్నసంతర్పణ సుమారు ఎనిమిది వేల మంది అమ్మవారి ప్రసాదం స్వీకరించడం జరిగిందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

# కాకినాడ స్మార్ట్ సిటీ ప్రెస్క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం.

కాకినాడ ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

కాకినాడ స్మార్ట్ సిటీ ప్రెస్క్లబ్ నూతన కార్యవర్గ సభ్యులు శనివారం ప్రమాణ స్వీకారం చేశారు.గురువారం



జరిగిన ఎన్నికల్లో 12మందితో నూతన కార్యవర్గం ఎంపికైన సంగతి తెలిసిందేభీష్మ ఏకాదశి పర్వదినం సందర్భంగా సర్పవరం శ్రీ భావనారాయణ స్వామి వారి ఆలయంలో గవర్ని%శీ%గ్ బాడీ సభ్యులు స్వాతిప్రసాద్, అంజిబాబు, సాయినాద్ తదితరులు పర్యవేక్షణలో నూతన అధ్యక్షుడు ఆర్వీ. రాజేష్(ఐ. న్యూస్),కార్యదర్శి డి. మోహన్(సిటీ కేబుల్),కోశాధికారి పి.చైతన్య(10టీవీ), ఉపాధ్యక్షులు సిహెచ్. ఎస్.పళ్లంరాజు(ఆంధ్రప్రభ),వి.గోపీనాథ్(ఎస్టీవి),జాయింట్ సెక్రటరీ ఎస్కే.చిష్టి(కెసిసి న్యూస్),డి.ఏడుకొండలు(పెన్ పవర్),కార్యవర్గ సభ్యులు గుండు శ్రీనివాసరావు(హెచ్ఎమ్ టీవీ),ఆకెళ్ళ శ్రీనివాస్(గ్రేటర్ న్యూస్),ఎంవీ. రమణ(సాక్షి టీవీ),అనసూరి సూర్యనారాయణ(టీవీ-9),ఎమ్.సత్యసాయి కిషోర్(99టీవీ), కె.మహాలక్ష్మి(నందిని)(బిఆర్కే టీవీ) క్లబ్ నియమనిబంధనలకు కట్టుబడి ఉంటామని ప్రమాణ స్వీకారం చేసి ప్రమాణ పత్రం సమర్పించారు.

# మద్యం బెల్ట్ షాపుల హవా... కొరవడిన అధికారుల నిఘా...

గొలుగొండ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

గొలుగొండ మండలంలో మేజర్ పంచాయతీ ఏ ఎల్ పురం గ్రామం తో పాటు పరిసర కొంకసింగి, చోద్యం, లింగంపేట తదితర గ్రామాల్లో మద్యం బెల్టు షాపుల హవా కొనసాగుతుంది. అదీ కూడా ఆయా గ్రామాల ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న కిరాణా, పాన్ దుకాణాల్లోనే. ఏ ఎల్ పురం లో ఏర్పాటుచేసిన ప్రైవేటు మద్యం దుకాణం నుండే బెల్టు షాపులకు మద్యం సరఫరా అవుతుందని మందుబాబులు బహిరంగంగానే చెబుతున్నారు. తెల్లవారకముందే నిత్యం బెల్ట్ షాపులు అందుబాటులో ఉండడంతో అధిక ధరకు మద్యాన్ని కొనుగోలు చేస్తున్న మందుబాబుల జేబుకు చిల్లు పడుతుంది. సంబంధిత అధికారులు నిత్యం మద్యం బెల్ట్ షాపుల దుకాణాల వైపుగా రాకపోకలు సాగిస్తున్నా యజమానులు అవేమి పట్టించుకోకపోవడం, వారికి అధికారుల అండదండలు పుష్కలంగా ఉన్నాయనడానికి నిదర్శనం. అధికారం చేపట్టగానే మద్యం బెల్టు షాపులపై ఉక్కుపాదం మోపుతామన్న కూటమి నాయకులు చేసిన వాగ్దానాలు ఏమైనట్టు అంటూ ఈ ప్రాంత ప్రజలు ప్రభుత్వంపై కామెంట్ చేస్తున్నారు

# కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక సాగుతున్న అభివృద్ధి పనులు

కొయ్యూరు ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

బుదరాళ్ళ పంచాయితి కన్నవరం గ్రామాన్ని సందర్శించి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు. యూనిట్ ఇంచార్జి కూనిశెట్టి చంద్రరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాడి ఏడు నెలలు సమయంలోనే బుదరాళ్ళ పంచాయతీ లో కన్నవరం నుంచి వంతమర్రి. పిట్టలపాడు. కరిమండ వరకు



తారు రోడ్డు పనులు జరుగుతున్నాయని అలాగే పోకల పాలెం. గొడుమలంక. వరకు రోడ్డు కలవర్టు పనులు . అలాగే బోడుదేవుల గాటి నుంచి కొత్త పల్లి. సల్దిగడ.చీడిపల్లి గ్రామాల మీదుగా పోకాలపాలెం రోడ్ వరకు పంచాయతీలో పలు గ్రామాలు రోడ్లు అభివృద్ధి పదంలో జరుగుతున్నవి ఈ ఐదు సంవత్సరాల పూర్తయ్యే లోపు శ్రీ నారా చంద్రబాబు నాయుడు. పవన్ కళ్యాణ్ నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో ప్రతి ఒక్క గ్రామానికి రోడ్లు వేయడమే ధ్యేయంగా పనిచేస్తున్నారని అన్నారుడ్డ

# క్యాన్సర్ తో పోరాడి, మరణించిన బాలుడి దిన కార్యంనకు సహాయం

కొయ్యూరు ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

గోకిరి. శ్యామ్ ప్రకాష్, రాజేంద్రపాలెం వాస్తవ్యులు బ్లడ్ క్యాన్సర్ తో పోరాడి చివరికి గత వారం రోజుల క్రితం మరణించాడు. మరణించిన అబ్బాయ్, కొయ్యూరు లో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు 10వ, తరగతి చదువుతున్నాడు. మరణించిన ఈ అబ్బాయ్ కి తల్లీ దండ్రులు లేరు అలాగే అన్నా తమ్ముడు, అక్కా చెల్లెళ్ళు కూడా లేరు.



చిన్నాన్న అయిన శ్రీను మరియు వరుసకు నాన్నమ్మ అయిన రాజులమ్మ లు అబ్బాయి బాగోగులు చూచుకుండేవారు, వీరు నిరుపేదలు. మరణించిన అబ్బాయి దిన కార్యం చేయునిమిత్తము నా శ్రేయోభిలషులు అగు రత్నాజీ, బొంకు. సుధాకర్ బామ్మర్ది కుమారుడు వికాస్ రెడ్డి మరియు నా కొంత ఆర్థిక సహాయం తో విందుకు సరిపడు ఆహార సామాగ్రి మరియు ఖర్చుల నిమిత్తం కొంత ఆర్థిక సహాయం ( దుమంతి.సత్యనారాయణ, రెవిన్యూ ఉద్యోగి, కొయ్యూరు) బాధిత కుటుంబానికి అందచేయటం జరిగింది. ఇటువంటి కష్టాలు ఏ పిల్లలకు రాకూడదని ఆ భగవంతుని కోరుచున్నాను. ఈ కార్యక్రమంలో అశోక్ లాల్, దుమంతి. రామకృష్ణ, మొయిరి. రమేష్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖరం నామినేషన్ కి భారీగా సిద్ధంకండి... ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

గోకవరం( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎన్డీఏ కూటమి తరపున పోటీ చేస్తున్న పేరాబత్తుల రాజశేఖరంనకు మొదటి ప్రాధాన్యత ఓటేసి గెలిపించాలని జగ్గంపేట శాసనసభ్యులు ,టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ, ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జి కూటమి నాయకులను కోరారు. శనివారం గోకవరంలో జరిగిన ఎమ్మెల్సీ ఓటర్ల అవగాహన సదస్సులో ముఖ్యఅతిథిగా అబ్జర్వర్ గా పెందుర్తి మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జి పాల్గొన్నారు.రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే నెహ్రూ , జగ్గంపేట నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల అబ్జర్వర్ గండి బాబ్జితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గోకవరం మండలంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్లు ను వ్యక్తిగతంగా కలిసి ఓటు అభ్యర్థించాలని, కూటమి అభ్యర్థి రాజశేఖరము గెలుపునకు కూటమి శ్రేణులు ఐక్యంగా శ్రమించాలని కోరారు. ఈ నెల 10వ తేదీన తేదీన



ఏలూరులో జరగబోయే ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ నామినేషన్ కు భారీగా తరలిరావాలని, ప్రతి గ్రామం నుంచి పట్టభద్రులను అధిక సంఖ్యలో తీసుకురావాలని ఎమ్మెల్యే నెహ్రూ కోరారు.

కార్యక్రమంలో గాజింగం సత్తిబాబు , అడపా భరత్ బాబు, పాలూరి బోసు బాబు, మంగరాతి రాము , బత్తుల సత్తిబాబు , పెద్దడా వెంకన్న దొర, పోసిన ప్రసాద్, గళ్ళ రాము, ఎన్డీఏ కూటమి శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి ఆలయానికి రూ.50వేల విరాళం

ఆలమూరు ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)



ఆలమూరు అయ్యప్ప స్వామి ఆలయ అభివృద్ధికి గ్రామానికి చెందిన చిలుకూరి సత్యనారాయణ రూ. 50 వేల విరాళం అందజేశారు. ఆలయ అభివృద్ధిలో భాగంగా తన వంతు సాయంగా సత్యనారాయణ ఈ విరాళాన్ని ఆలయ వ్యవస్థాపకులు పి ముకుందేశ్వర స్వామి ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ వంటిపల్లి సతీష్ కుమార్ లకు అందించారు. ఆలయ అభివృద్ధికి ఇటీవల చేపట్టిన పనులు నిమిత్తం ఈ విరాళాన్ని ఆయన అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు అంగర వేణుగోపాలాచార్యులు పలువురు భక్తులు పాల్గొన్నారు. విరాళం అందజేసిన సత్యనారాయణ ను పలువురు అభినందించారు.

# రెండు కిలోలు గంజాయి స్వాధీనం

## ఇద్దరినీ అరెస్ట్ చేసిన కృష్ణ దేవి పేట ఎస్ఐ తారకేశ్వరరావు

గొలుగొండ ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)



తమిళనాడుకు చెందిన ఇద్దరు వ్యక్తులు చింతపల్లి నుండి నర్సీపట్నం బస్సులో రెండు కిలోల గంజాయి తెస్తున్న ఇద్దరు వ్యక్తుల్ని ఏ ఎల్ పురం బస్ స్టేషన్ దగ్గర చెకింగ్ చేస్తుండగా గంజాయి తెస్తున్న ఇద్దరు వ్యక్తుల్ని అరెస్టు చేశామని ఎస్సై తారకేశ్వరరావు అన్నారు

# వైభోపేతంగా తంటికొండ శ్రీవారి తెప్పోత్సవం

గోకవరం( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)



మండలంలోని తంటికొండ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి 65వ దివ్య బ్రహ్మోత్సవ వేడుకల్లో ఆరోవ రోజు ఉత్సవంలో భాగంగా భీష్మ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉదయం నుంచి శ్రీ స్వామి వారి మేలుకొలుపు స్వామివారి పల్లకి సేవ పంచ హారతులు సహస్రనామార్చన సాయంకాల సమయంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు విహారయాత్ర శ్రీ స్వామివారి తెప్పోత్సవ అత్యంత వైభవంగా జరిగాయి .ఐదు రోజుల బ్రహ్మోత్సవాలు అనంతరం భీష్మ ఏకాదశి రోజు స్వామివారి కోనేరులో తెప్పోత్సవం అత్యంత వైభవంగా జరిగినవి. శ్రీదేవి భూదేవి సమేతంగా శ్రీ వెంకటేశ్వర స్వామి బద్దిరెడ్డి వారి పెద్ద చెరువులో పడవ పల్లకిలో వేదమంత్రాల నడుమ మేళ తాళాలతో నీటి జలాలపై తెలియాడుతూ విహరించారు. దేవస్థాన మాజీ చైర్మన్ బద్దిరెడ్డి అచ్చన్న దొర తులసి దంపతులు స్వామివారికి పడవ పల్లకిలో పూజలు నిర్వహించారు.ఉత్సవ విగ్రహాలను వివిధ దివ్యాభరణాలు, రంగురంగుల పుష్ప మాలికలతో ముస్తాబు చేసి, వేద పండితుల మంత్రోచ్ఛల మధ్య భక్తుల జయ జయ ద్వారాలు మేళతాళాలతో తెప్పపై శ్రీవారిని ఊరేగించారు. భారీ బాణసంచాతో, రంగురంగులుగా విరజిమ్మే నక్షత్ర కాంతులతో అంగరంగ వైభవంగా స్వామివారిని ఊరేగించారు. కనుల పండుగగా జరిగిన స్వామివారి తెప్పోత్సవాన్ని గ్రామస్తులతో పాటు మండలంలోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తితో తిలకించారు.

# మన్యం బంద్ జయప్రదం చేయాలి

## కొమరం యూత్ అధ్యక్షులు పొడియం రమేష్




చింతూరు ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం చింతూరు మండలం నరసింహపురం గ్రామంలో కొమరం భీమ్ యూత్ అధ్యక్షులు పొడియం రమేష్ మాట్లాడుతూ ఈనెల 12న జరిగే మన్యం బందును జయప్రదం చేయాలని కొమరం భీమ్ యూత్ సభ్యులకు శనివారం యూత్ మీటింగ్ పెట్టి వివరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల స్పీకర్ అయ్యన్నపాత్రుడు 1/70 భూ బదలయింపు నిషేధ శతాన్ని సవరణ చేయడానికి ఉన్న అవకాశాలని అధ్యయనం చేయాలని చెప్పడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన అన్నారు, ఈ వాక్యాలకు నిరసనగా 12వ తారీఖున మన్యం బందును జయప్రదం చేయాలని అలాగే ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ఆయన మాట్లాడారు ఈ కార్యక్రమంలో యూత్ ఉపాధ్యక్షులు ముచ్చిక వినోద్, కోశాధికారి, సోయం సత్తిబాబు, సలహాదారులు ముచ్చిక బాలకృష్ణ, కాక సీతారామయ్య, ముచ్చిక శివ, సోయం మహేష్, పద్దం అర్జున్, యూత్ సభ్యులు ముచ్చిక రవి, ముచ్చిక నవీన్, పద్దం సురేష్, వెట్టి శివాజీ, ముచ్చిక గణేష్, సోయం రంజిత్, ముచ్చిక చందు, వెట్టి రాంబాబు, ముచ్చిక సాయి, ముచ్చిక శరత్, మడివి శ్యామ్, తెల్లం రవి, మడకం మహేష్, మడకం పొద్దయ్య, మడకం శ్రీను, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాసవి మాత విగ్రహ ప్రతిష్ట

## మానసిక శాంతికి ఆధ్యాత్మిక భావన అవసరం ఎమ్మెల్యే బండారు.

కె .కోటపాడు ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)







ప్రజలందరూ ఆధ్యాత్మిక భావనతో కలిసిమెలిసి జీవించాలని మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. మండల కేంద్రం కె .కోటపాడు లో నూతనంగా నిర్మించిన వాసవి మాత దేవాలయ ప్రారంభం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ఎమ్మెల్యే బండారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గత మూడు రోజులుగా చేస్తున్న ప్రత్యేక పూజలు శనివారంతో ముగిశాయి . స్థానిక పురోహితులు గోరుగొంతు రమేష్ బాబు ఆధ్వర్యంలోని వేదపండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్న పిల్లల కోలాటం అందరినీ అలరించింది. మధ్యాహ్నం భారీ అన్నదానం జరిగింది. మండల వాసవి క్లబ్ సభ్యులు, వైశ్య సోదరులందరూ కుటుంబాల సమేతంగా పాల్గొని సహాయ సహకారాలు అందజేశారు

# కె.కోటపాడు మండల బిజెపి నూతన కమిటీ ఎంపిక

కె.కోటపాడు ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)



కె.కోటపాడు మండల బిజెపి నూతన కమిటీ ఎంపిక మండల బిజెపి అధ్యక్షురాలు పైలా అమ్మాజీ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కమిటీలో ప్రధాన కార్యదర్శులుగా సబ్బవరపు శివ, కుంద్రాపు గంగు నాయుడు, ఉపాధ్యక్షులు భూపతి లక్ష్మి , సూర్యనారాయణ బండారు సత్యనారాయణ పాత్రుడు, గజ్జి అప్పలనాయుడు శరగడం సన్యాసినాయుడు తదితరులు కమిటీలో సభ్యులుగా ఉన్నారు ఈ కమిటీ ఎంపిక సమావేశానికి మాడుగుల అసెంబ్లీ ఇన్చార్జి మేడప రెడ్డి శ్రీనివాస్ మాజీ మండల అధ్యక్షులు కొట్టాన ఈశ్వరరావు సీనియర్ నాయకులు చల్లా సత్యనారాయణ వర్రీ వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల సందర్బంగా విచ్చేసిన కొత్తపేట నియోజకవర్గ పరిశీలకులు


## స్టేట్ వెలమ కొప్పుల కార్పొరేషన్ చైర్మెన్ పి.వి.జి కుమార్ కి స్వాగతం పలికి రాష్ట్ర తెలుగు రైతు ప్రధానకార్యదర్శి ఆకుల

రావులపాలెం ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)



ఉమ్మడి గోదావరి జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా గోపాలపురం విచ్చేసిన కొత్తపేట నియోజకవర్గ పరిశీలకులు స్టేట్ వెలమ కొప్పుల కార్పొరేషన్ చైర్మెన్ పి.వి.జి కుమార్ గారికి స్వాగతం పలికి గోపాలపురం గ్రామం లో ఎన్నికల ప్రచారం లో పాల్గొన్న రాష్ట్రా తెలుగు రైతు ప్రధానకార్యదర్శి ఆకుల రామకృష్ణ గారు. ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# ఘనంగా ప్రారంభమైన శ్రీ సత్తెమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు





ఉండి::( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

ఉండి మండలం పెదపుల్లేరు గ్రామంలో శ్రీ సత్తెమ్మ అమ్మవారి 60వ వార్షిక జాతర మహోత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ కమిటీ అధ్యక్షుడు కలిదిండి రామకృష్ణంరాజు (పెత్తందారి కృష్ణంరాజు) అధ్యక్షతన ఆలయ కమిటీ సభ్యులు తొలుత అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాంగణం అంతా వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు. అమ్మవారికి కలిదిండి నరసింహారాజు వెంకటనాగ సరిత,వారి కుమార్తె అల్లుడు కునాదిరాజు వెంకట కృష్ణంరాజు సాయి హాషిత దంపతుల ఆర్థిక సహకారంతో ప్రత్యేక అలంకరణ చేశారు కలశ స్థాపన అనంతరం ప్రసాదాన్ని పంపిణీ చేశారు. మేళ తాళాలు, గరగల నృత్యాలు, విచిత్ర వేషధారణలతో అమ్మవారి ఊరేగింపు, కొలువు కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. కలిదిండి వెంకట విష్ణు రాజు అమ్మవారి యొక్క నూతన భక్తి గీతాలు సిడిని ప్రారంభించారు. కలిదిండి సత్యనారాయణ రాజు ,నడింపల్లి సుబ్బరాజు, రుద్రరాజు సత్య శ్రీనివాసరాజు, కలిదిండి వెంకట సత్య కృష్ణంరాజు, నల్లపరాజు సాయి సతీష్ రాజు సహకారంతో మిరుమిట్లు గోలిపే రీతిలో బాణాసంచా కాల్చారు. ఈ కార్యక్రమాలను ఆలయ కమిటీ అధ్యక్షులు కలిదిండి రామకృష్ణంరాజు, కలిదిండి నరసింహారాజు, కలిదిండి భాస్కర్ రాజు, కలిదిండి వెంకట సత్యనారాయణ రాజు, నడింపల్లి సుబ్బరాజు, కలిదిండి మురళీకృష్ణంరాజు, కలిదిండి సత్యనారాయణ రాజు, కలిదిండి సత్య సుబ్రహ్మణ్యం రాజు తదితరులు పర్యవేక్షించారు. భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

# మంచి విలువలు కలిగిన వ్యక్తి సోమరాజు.

## గాదిరాజు బాబును పరామర్శించిన మంత్రి నిమ్మల రామానాయుడు

భీమవరం( పబ్లిక్ రూల్ ప్రతినిధి)



నీతి నిజాయితీ నిబద్ధతతో మంచి విలువలు కలిగిన వ్యక్తి సోమరాజు అని, ఆయన భౌతికంగా లేకపోయినా అందరి మనసులో ఆయన శిరస్థాయిగా ఉన్న వ్యక్తి అని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డా. నిమ్మల రామానాయుడు అన్నారు. భీమవరం డిఎన్నార్ కళాశాల అసోసియేషన్ సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ గాదిరాజు సత్యనారాయణ రాజు (బాబు )ను వారి కుటుంబ సభ్యులను మంత్రి రామానాయుడు శనివారం పరామర్శించారు. బాబు వారి తండ్రి గత నెల 19న మృతి చెందారు. సోమరాజు (94) చిత్రపటానికి పూలమాలవేసి రామానాయుడు ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మంత్రి రామానాయుడు మాట్లాడుతూ సోమరాజు మంచి మానవతా విలువలు కలిగిన మహోన్నతమైన వ్యక్తి అని సూపెరిండెంటెంట్ ఇంజినీర్ గా రోడ్లు భవనాల శాఖలో గొప్ప సేవలు అందించారని, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని అన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు కోళ్ల నాగేశ్వరరావు, ఇందుకూరి సుబ్రహ్మణ్యం రాజు, వేంద్ర శ్రీను, రేవు వెంకన్న, రజక కార్పొరేషన్ డైరెక్టర్ ఉప్పులూరి చంద్రశేఖర్, మైలబత్తుల ఐజాక్ బాబు, పాల పెద్ద అబ్బులు, అంగర వెంకట్, చెల్లబోయిన గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు కల్వరి మినిస్ట్రీస్ ఆశీస్సులు

## పెన్నులు అందజేసిన బ్రదర్ పి.సతీష్ కుమార్





తాడేపల్లిగూడెం ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

పరీక్షలు సీజన్ సమీపిస్తుండటంతో విద్యార్థులకు కల్వరి మినిస్ట్రీస్ ఆశీస్సులు అందజేసింది. ప్రఖ్యాత వాక్యోపదేశకులు, కల్వరి మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు బ్రదర్ పి.సతీష్ కుమార్ విద్యార్థినీ విద్యార్థులను ఆశీర్వదించి పెన్నులు అందజేశారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం ఆటోనగర్ సమీపంలోని జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న కల్వరి గ్రౌండ్లో విద్యార్థులు, విశ్వాసుల విజ్ఞాపన సదస్సు నిర్వహించారు. ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాలతో పాటు ఇతర ప్రాంతాల నుంచి వేలాదిగా విద్యార్థిని విద్యార్థులు, తల్లితండ్రులు హాజరయ్యారు. వీరిని ఉద్దేశించి బ్రదర్ పి.సతీష్ కుమార్ ప్రసంగిస్తూ కష్టపడి చదవడంతో పాటు దైవ నమ్మకం విద్యార్థిని విద్యార్థుల్లో మనోబలాన్ని ఇస్తుందన్నారు. తల్లిదండ్రుల ప్రోత్సాహం, గురువుల బోధనలు, దేవుడి మీద నమ్మకంతో పరీక్షలకు సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. మనిషి కష్టానికి దేవుని బలం తోడైతే విజయం సాధించవచ్చును అన్నారు. ప్రతి సంవత్సరం పరీక్షల సమయంలో కల్వరి మినిస్ట్రీస్ తరఫున విద్యార్థులను ఆశీర్వదించేందుకు సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే తెలుగు రాష్ట్రాలలో పలుచోట్ల సదస్సులు నిర్వహించామని, మరిన్ని సదస్సులు నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించామన్నారు. తల్లిదండ్రులు వారి పిల్లల పట్ల ప్రేమ అభిమానాలు చూపించాలన్నారు. చిన్న పెద్ద అనే తేడా లేకుండా అందరూ పిల్లల పట్ల సమాన దృష్టితో తల్లిదండ్రుల ప్రేమ ఉంటుందన్నారు. వివిధ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న వారంతా మంచి విజయాలు సాధించాలని బ్రదర్ పి.సతీష్ కుమార్ ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వేలాది మంది విద్యార్థినీ,విద్యార్థులను ఆయన స్వయంగా ఆశీర్వదించి పెన్నులు బహుకరించారు. ఈ కార్యక్రమానికి హాజరైన విద్యార్థులు సదస్సు అనంతరం తమకు ఎంతో మనోబలం చేకూరిందని తెలియజేశారు. పరీక్షలకు సమర్థమయ్యేందుకు మరింత ఉత్సాహంతో ముందుకు సాగుతామన్నారు. ఈ కార్యక్రమానికి ముందు దేవుని గీతాలాపనలు, వాక్య బోధనలు జరిగాయి.

# అమ్మవారి దేవస్థాన ప్రాంగణంలో చెట్లు తొలగించలేదు

## కార్యనిర్వహణ అధికారి శ్రీనివాస్



కైకలూరు:( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

కైకలూరు మండలం కొల్లేటికోట గ్రామంలో వేంచేసియున్న శ్రీ పెద్దింటి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఎటువంటి చెట్లు తొలగించడం జరగలేదని ఆలయ కార్య నిర్వహణ అధికారి కూచిపూడి శ్రీనివాస్ తెలియజేశారు. శనివారం ఆయన పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేస్తూ ది 08 /02 /2025 తేదీన ఆంధ్రప్రభ దినపత్రికలో అమ్మవారి దేవస్థాన ప్రాంగణంలోని చెట్లు తొలగిస్తున్నట్లు కథనాలు ప్రచురించారని ఆ కథనానికి అమ్మవారి దేవాలయ ప్రాంగణానికి ఎటువంటి సంబంధం లేదని వారు అన్నారు అమ్మవారి ఆలయానికి దూరంలో ఉన్న హై స్కూల్ దగ్గరలోని చెట్లను తొలగించడం జరిగిందని ఆ చెట్లను అమ్మవారి ప్రాంగణంలో చెట్లుగా ఆంధ్రప్రభ దినపత్రికలో ప్రచురించడం జరిగిందని ఆయన అన్నారు. హై స్కూలు అమ్మవారి ప్రాంగణానికి సంబంధించినది కాదని ఆయన వివరణ ఇచ్చారు. కావున ఆంధ్రప్రభ పత్రిక ఇటువంటి కథనాలు ప్రచురించి అమ్మవారి ప్రతిష్టకు భంగం కలిగేలా వ్యవహరించవద్దని ఆయన కోరారు .నిజ నిజాలు తెలుసుకోకుండా ఆ పత్రికలో వచ్చిన కథనాల వల్ల భక్తుల మనోభావాలు కూడా దెబ్బతినే అవకాశం ఉందని ఆయన అన్నారు.

# బంగారుగూడెంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవం





తాడేపల్లిగూడెం ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం రూరల్ మండలం బంగారుగూడెం గ్రామంలో భీష్మ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామంలోని శ్రీశ్రీశ్రీ సువర్ణ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయం వద్ద ఈ కళ్యాణ మహోత్సవం జరిగింది. గ్రామంతో పాటు పరిసర గ్రామాల నుంచి, వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం అన్న ప్రసాద వితరణ జరిగింది. గ్రామానికి చెందిన సమయమంతుల కుటుంబీకులు 1962వ సంవత్సరంలో ఈ గ్రామంలో రామాలయాన్ని నిర్మించారు. అది జీర్ణావస్థకు చేరడంతో 2019లో దాని స్థానే శ్రీ సువర్ణ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయాన్ని సమయమంతుల శ్రీహరి రావు నిర్మించారు. వీరంపాలెం శ్రీ బాలా త్రిపుర సుందరి పీఠం వ్యవస్థాపకులు గరిమెళ్ళ వెంకటరమణ శాస్త్రి దివ్య ఆశీస్సులతో ఈ ఆలయ నిర్మాణం జరిగింది. నాటి నుంచి ప్రతి సంవత్సరం భీష్మ ఏకాదశి పర్వదినాన వార్షికోత్సవంతో పాటు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం ఆరవ వార్షిక కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు సమయమంతుల శ్రీరాములు, ఆలయ కమిటీ చైర్మన్ సమయమంతుల శ్రీహరిరావు, కార్యదర్శి సమయమంతుల వెంకట కృష్ణారావు, ఉత్సవ కమిటీ చైర్మన్ సమయమంతుల వెంకట రాజారత్నం (బాబు), ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సమయమంతుల వెంకటరత్నం, కార్యదర్శి సమయమంతుల వీరాస్వామి, ఉత్సవ కమిటీ కార్యదర్శి సమయమంతుల వెంకటరమణ, బిజెపి నాయకులు గట్టిం మాణిక్యాలరావు, నరిసే సోమేశ్వరరావు, టిడిపి నాయకులు గొర్రెల శ్రీధర్, తాడేపల్లిగూడెం శ్రీ ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి నున్న బాలత్రిపుర సుందరరావు, శ్రీ నాగలక్ష్మి, బిజెపి రూరల్ మండలం ప్రెసిడెంట్ సమయమంతుల కాశి, తదితరులు కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు.

# వేసవిలో తాగునీటిపై ప్రత్యేక దృష్టి సారించండి

## జిల్లా కలెక్టర్ నాగరాణి..

భీమవరం:( పబ్లిక్ రూల్ ప్రతినిధి)



వేసవిలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నీటి అవసరాలపై ప్రత్యేక దృష్టి సారించి, తాగునీటి కొరత లేకుండా ముందస్తు ప్రణాళికలు చేపట్టడం జరిగిందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని అన్ని ప్రాంతాల్లో సమృద్ధిగా తాగునీరు అందేలా పెండింగ్ లో ఉన్న తాగునీటి సరఫరా పనులను పూర్తి చేయాలన్నారు. వీటికి సంబంధించి చేపట్టాల్సిన పనులకు ప్రతిపాదనలను అందజేసి, త్వరితగతిన పనులను పూర్తి చేయాలన్నారు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా అధిక నీటి ఎద్దడి పరిస్థితులు లేకపోయినప్పటికీ ఈ వేసవిలో అన్ని గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి అవసరాలకు సరిపడా ప్రత్యామ్నాయ ఏర్పాట్లకు సంబంధించి ప్రణాళికలను రూపొందించాలని ఆర్ డబ్ల్యూ ఎస్ ఇంజినీరింగ్ అధికారులను సూచించినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పట్టణ ప్రాంతాల్లో తాగునీటి అవసరాలతో పాటు రూరల్ ప్రాంతాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. జల్ జీవన్ మిషన్ ద్వారా తాగునీరందించే పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. వాతావరణ శాఖ అంచనాల మేరకు ఈ సంవత్సరం అధిక ఉష్ణోగ్రతలు నమోదయ అవకాశం ఉందని, తాగునీటి చెరువులకు అవసరమైన నీటిని ఎప్పటికప్పుడు నింపుకుని సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. జిల్లాలో నీటి ఎద్దడి అనేది ఎక్కడ ఉండకూడదని, కాలువలు కట్టేసే సమయం ఇంకా ఉన్నందున అన్ని ముందస్తు చర్యలతో సిద్ధంగా ఉండాలని సూచించారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖరం నామినేషన్ కి భారీగా సిద్ధంకండి... ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

గోకవరం( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎన్డీఏ కూటమి తరపున పోటీ చేస్తున్న పేరాబత్తుల రాజశేఖరంనకు మొదటి ప్రాధాన్యత ఓటేసి గెలిపించాలని జగ్గంపేట శాసనసభ్యులు ,టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ, ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జి కూటమి నాయకులను కోరారు. శనివారం గోకవరంలో జరిగిన ఎమ్మెల్సీ ఓటర్ల అవగాహన సదస్సులో ముఖ్యఅతిథిగా అబ్జర్వర్ గా పెందుర్తి మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జి పాల్గొన్నారు.రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే నెహ్రూ , జగ్గంపేట నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల అబ్జర్వర్ గండి బాబ్జితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గోకవరం మండలంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్లు ను వ్యక్తిగతంగా కలిసి ఓటు అభ్యర్థించాలని, కూటమి అభ్యర్థి రాజశేఖరము గెలుపునకు కూటమి శ్రేణులు ఐక్యంగా శ్రమించాలని కోరారు. ఈ నెల 10వ తేదీన తేదీన



ఏలూరులో జరగబోయే ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ నామినేషన్ కు భారీగా తరలిరావాలని, ప్రతి గ్రామం నుంచి పట్టభద్రులను అధిక సంఖ్యలో తీసుకురావాలని ఎమ్మెల్యే నెహ్రూ కోరారు.

కార్యక్రమంలో గాజింగం సత్తిబాబు , అడపా భరత్ బాబు, పాలూరి బోసు బాబు, మంగరాతి రాము , బత్తుల సత్తిబాబు , పెద్దడా వెంకన్న దొర, పోసిన ప్రసాద్, గళ్ళ రాము, ఎన్డీఏ కూటమి శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి ఆలయానికి రూ.50వేల విరాళం

ఆలమూరు ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

ఆలమూరు అయ్యప్ప స్వామి ఆలయ అభివృద్ధికి గ్రామానికి చెందిన చిలుకూరి సత్యనారాయణ రూ. 50 వేల విరాళం అందజేశారు. ఆలయ అభివృద్ధిలో భాగంగా తన వంతు సాయంగా సత్యనారాయణ ఈ విరాళాన్ని ఆలయ వ్యవస్థాపకులు పి ముకుందేశ్వర స్వామి ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ వంటిపల్లి సతీష్ కుమార్ లకు అందించారు. ఆలయ అభివృద్ధికి ఇటీవల చేపట్టిన పనులు నిమిత్తం ఈ విరాళాన్ని ఆయన అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు అంగర వేణుగోపాలాచార్యులు పలువురు భక్తులు పాల్గొన్నారు. విరాళం అందజేసిన సత్యనారాయణ ను పలువురు అభినందించారు.



# రెండు కిలోల గంజాయి స్వాధీనం

## ఇద్దరినీ అరెస్ట్ చేసిన కృష్ణ దేవి పేట ఎస్ఐ తారకేశ్వరరావు

గొలుగొండ ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

తమిళనాడుకు చెందిన ఇద్దరు వ్యక్తులు చింతపల్లి నుండి నర్సీపట్నం బస్సులో రెండు కిలోల గంజాయి తెస్తున్న ఇద్దరు వ్యక్తుల్ని ఏ ఎల్ పురం బస్ స్టేషన్ దగ్గర చెకింగ్ చేస్తుండగా గంజాయి తెస్తున్న ఇద్దరు వ్యక్తుల్ని అరెస్టు చేశామని ఎస్సై తారకేశ్వరరావు అన్నారు



# వైభోపేతంగా తంటికొండ శ్రీవారి తెప్పోత్సవం

గోకవరం( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

మండలంలోని తంటికొండ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి 65వ దివ్య బ్రహ్మోత్సవ వేడుకల్లో ఆరోవ రోజు ఉత్సవంలో భాగంగా భీష్మ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉదయం నుంచి శ్రీ స్వామి వారి మేలుకొలుపు స్వామివారి పల్లకి సేవ పంచ హారతులు సహస్రనామార్చన సాయంకాల సమయంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు విహారయాత్ర శ్రీ స్వామివారి తెప్పోత్సవ అత్యంత వైభవంగా జరిగాయి .ఐదు రోజుల బ్రహ్మోత్సవాలు అనంతరం భీష్మ ఏకాదశి రోజు స్వామివారి కోనేరులో తెప్పోత్సవం అత్యంత వైభవంగా జరిగినవి. శ్రీదేవి భూదేవి సమేతంగా శ్రీ వెంకటేశ్వర స్వామి బద్దిరెడ్డి వారి పెద్ద చెరువులో పడవ పల్లకిలో వేదమంత్రాల నడుమ మేళ తాళాలతో నీటి జలాలపై తెలియాడుతూ విహరించారు. దేవస్థాన మాజీ చైర్మన్ బద్దిరెడ్డి అచ్చన్న దొర తులసి దంపతులు స్వామివారికి పడవ పల్లకిలో పూజలు నిర్వహించారు.ఉత్సవ విగ్రహాలను వివిధ దివ్యాభరణాలు, రంగురంగుల పుష్ప మాలికలతో ముస్తాబు చేసి, వేద పండితుల మంత్రోచ్ఛల మధ్య భక్తుల జయ జయ ద్వారాలు మేళతాళాలతో తెప్పపై శ్రీవారిని ఊరేగించారు. భారీ బాణసంచాతో, రంగురంగులుగా విరజిమ్మే నక్షత్ర కాంతులతో అంగరంగ వైభవంగా స్వామివారిని ఊరేగించారు. కనుల పండుగగా జరిగిన స్వామివారి తెప్పోత్సవాన్ని గ్రామస్తులతో పాటు మండలంలోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తితో తిలకించారు.



# మన్యం బంద్ జయప్రదం చేయాలి

## కొమరం యూత్ అధ్యక్షులు పొడియం రమేష్



చింతూరు ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం చింతూరు మండలం నరసింహపురం గ్రామంలో కొమరం భీమ్ యూత్ అధ్యక్షులు పొడియం రమేష్ మాట్లాడుతూ ఈనెల 12న జరిగే మన్యం బందును జయప్రదం చేయాలని కొమరం భీమ్ యూత్ సభ్యులకు శనివారం యూత్ మీటింగ్ పెట్టి వివరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల స్పీకర్ అయ్యన్నపాత్రుడు 1/70 భూ బదలయింపు నిషేధ శతాన్ని సవరణ చేయడానికి ఉన్న అవకాశాలని అధ్యయనం చేయాలని చెప్పడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన అన్నారు, ఈ వాక్యాలకు నిరసనగా 12వ తారీఖున మన్యం బందును జయప్రదం చేయాలని అలాగే ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ఆయన మాట్లాడారు ఈ కార్యక్రమంలో యూత్ ఉపాధ్యక్షులు ముచ్చిక వినోద్, కోశాధికారి, సోయం సత్తిబాబు, సలహాదారులు ముచ్చిక బాలకృష్ణ, కాక సీతారామయ్య, ముచ్చిక శివ, సోయం మహేష్, పద్దం అర్జున్, యూత్ సభ్యులు ముచ్చిక రవి, ముచ్చిక నవీన్, పద్దం సురేష్, వెట్టి శివాజీ, ముచ్చిక గణేష్, సోయం రంజిత్, ముచ్చిక చందు, వెట్టి రాంబాబు, ముచ్చిక సాయి, ముచ్చిక శరత్, మడివి శ్యామ్, తెల్లం రవి, మడకం మహేష్, మడకం పొద్దయ్య, మడకం శ్రీను, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాసవి మాత విగ్రహ ప్రతిష్ట

## మానసిక శాంతికి ఆధ్యాత్మిక భావన అవసరం

## ఎమ్మెల్యే బండారు.

కె .కోటపాడు ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

ప్రజలందరూ ఆధ్యాత్మిక భావనతో కలిసిమెలిసి జీవించాలని మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. మండల కేంద్రం కె .కోటపాడు లో నూతనంగా నిర్మించిన వాసవి మాత దేవాలయం ప్రారంభం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ఎమ్మెల్యే బండారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గత మూడు రోజులుగా చేస్తున్న ప్రత్యేక పూజలు శనివారంతో ముగిశాయి . స్థానిక పురోహితులు గోరుగొంతు రమేష్ బాబు ఆధ్వర్యంలోని వేదపండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్న పిల్లల కోలాటం అందరినీ అలరించింది. మధ్యాహ్నం భారీ అన్నదానం జరిగింది. మండల వాసవి క్లబ్ సభ్యులు, వైశ్య సోదరులందరూ కుటుంబాల సమేతంగా పాల్గొని సహాయ సహకారాలు అందజేశారు





# కె.కోటపాడు మండల బిజెపి నూతన కమిటీ ఎంపిక

కె.కోటపాడు ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

కె.కోటపాడు మండల బిజెపి నూతన కమిటీ ఎంపిక మండల బిజెపి అధ్యక్షురాలు పైలా అమ్మాజీ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కమిటీలో ప్రధాన కార్యదర్శులుగా సబ్బవరపు శివ, కుంద్రాపు గంగు నాయుడు, ఉపాధ్యక్షులు భూపతి లక్ష్మి , సూర్యనారాయణ బండారు సత్యనారాయణ పాత్రుడు, గజ్జి అప్పలనాయుడు శరగడం సన్యాసినాయుడు తదితరులు కమిటీలో సభ్యులుగా ఉన్నారు ఈ కమిటీ ఎంపిక సమావేశానికి మాడుగుల అసెంబ్లీ ఇన్చార్జి మేడప రెడ్డి శ్రీనివాస్ మాజీ మండల అధ్యక్షులు కొట్టాన ఈశ్వరరావు సీనియర్ నాయకులు చల్లా సత్యనారాయణ వర్రీ వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ ఎన్నికల సందర్బంగా విచ్చేసిన కొత్తపేట నియోజకవర్గ పరిశీలకులు

## స్టేట్ వెలమ కొప్పుల కార్పొరేషన్ చైర్మెన్ పి.వి.జి కుమార్ కి స్వాగతం పలికి రాష్ట్ర తెలుగు రైతు ప్రధానకార్యదర్శి ఆకుల

రావులపాలెం ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

ఉమ్మడి గోదావరి జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా గోపాలపురం విచ్చేసిన కొత్తపేట నియోజకవర్గ పరిశీలకులు స్టేట్ వెలమ కొప్పుల కార్పొరేషన్ చైర్మెన్ పి.వి.జి కుమార్ గారికి స్వాగతం పలికి గోపాలపురం గ్రామం లో ఎన్నికల ప్రచారం లో పాల్గొన్న రాష్ట్రా తెలుగు రైతు ప్రధానకార్యదర్శి ఆకుల రామకృష్ణ గారు. ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..



"PUBLIC RULE" Telugu Daily Printed, Published and owned by ADHIKARI JAGADEESWARARAO, D.No.12-97, Kovela Street, Ramalayam Veedhi, Vaddadi, Anakapalli, Visakhapatnam, Andhrapradesh-531026. Published at D.No.12-97, Kovela Street, Ramalayam Veedhi, Vaddadi, Anakapalli, Visakhapatnam, Andhrapradesh-531026. and Printed at Chaitanya Vaaradhi Printers, Do.No.2-99, Bharinikam, Paravada, Anakapalli, Visakhapatnam-531 021.